క్లుప్తంగా

నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నల్లగొండ: ఈ నెల 7న ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగబెల్లి నర్సిరెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్కా శ్రీనివాసచారి, పెరుమాళ్ల వెంకటేశం ఒక ప్రకటనలో కోరారు. నామినేషన్‌కు మద్దతుగా ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ప్రచార కమిటీ ఆధ్వర్యంలో జరిగే ర్యాలీలో అధ్యాపక సంఘాలు పాల్గొనాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన బెల్లపు ముఖేష్ కొంతకాలంగా పేగు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో వట్టిమర్తి గ్రామ పరిధిలోని ఎంపీఎల్ పరిశ్రమ ప్రతినిధి అజయ్‌కుమార్ బుధవారం ముఖేష్‌ను పరామర్శించి రూ.30 వేలను వైద్య చికిత్స నిమిత్తం అందజేశారు.

ఎన్జీ కళాశాల అధ్యాపకుడు మల్లేశంకు డాక్టరేట్



రామగిరి(నల్లగొండ): నల్లగొండ ఎన్జీ కళాశాలకులో పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు ఆదే మల్లేశంకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ప్రొఫెసర్ సీహెచ్.దినేష్‌కుమార్ పర్యవేక్షణలో 'నేషనల్ బ్యాక్వర్డ్ క్లాసెస్ కమిషన్ ఆఫ్ ఇండియా ఏ స్టడీ ఆన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఇట్స్ రికమండేషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. మల్లేశంకు డాక్టరేట్ రావడంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాస్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవికుమార్, సీఓఈ బి. నాగరాజు, అధ్యాపకులు డాక్టర్ ప్రసన్నకుమార్, వెల్దండి శ్రీధర్, ఎన్‌సీసీ ఆఫీసర్ సీహెచ్.సుధాకర్, డాక్టర్ మునిస్వామి అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నకిరేకల్ : డ్రగ్స్ నిర్మూలన కోసం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార క్యాలెండర్‌ను నకిరేకల్‌లో బుధవారం డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గద్దపాటి సుధాకర్, వడ్డగాని మహేష్, మద్దికుంట్ల జానకి, రాములు, గుడుగుంట్ల రామకృష్ణ, వెంకటేష్, కన్నెబోయిన వీరేశం, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి నివాళి

నల్లగొండ టూటౌన్: మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం సెక్యూరిటీ అధికారి, రిటైర్డ్ ఎస్ఐ సిలువేరు నరసింహ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఎంజీ యూనివర్సిటీలో నరసింహ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ చిత్రపటానికి వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ పూలమాల వేసి నివాళులర్పించారు.

కేతేపల్లి: మండల కేంద్రానికి చెందిన డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు జటంగి వెంకటనర్సయ్య యాదవ్ తల్లి జటంగి లింగమ్మ (85) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. లింగమ్మ మృతదేహాన్ని మాజీ ఎంపీపీలు బడుగుల శ్రీనివాస్‌యాదవ్, పెరుమాళ్ల శేఖర్ సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడంగి గోవర్ధన్, దురాజ్‌పల్లి పల్లి పెద్దగట్టు చైర్మన్ పోలెబోయిన నర్సయ్య, యాదవ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మర్యాద సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

కబడ్డీ జట్టు కోచ్‌గా శ్రీను



క్రీడాకారులతో కోచ్ శ్రీను

కనగల్ : ఆదిలాబాద్ జిల్లాలో ఈ నెల 7 వరకు జరుగనున్న 71వ తెలంగాణ సీనియర్ పురుషుల కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు నల్లగొండ జిల్లా జట్టుకు కనగల్ మండల పరిధిలోని ఎస్ లింగోటం గ్రామానికి చెందిన బెజ్జికల్ శ్రీను కోచ్ మేనేజర్‌గా ఎంపికయ్యారు. జూనియర్ నేషనల్ కబడ్డీ మాజీ ప్లేయర్, ఎన్ఐఎస్ కోచ్‌గా శ్రీను వ్యవహరించారు.

మాజీ కౌన్సిలర్‌కు సన్మానం

నల్లగొండ: పట్టణంలోని పానగల్లు ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరి పదవీకాలం ముగియడంతో మున్సిపల్ సిబ్బంది బుధవారం రాజేశ్వరి, ఆమె భర్త మోహన్‌బాబుకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



రాజేశ్వరి-మోహన్‌బాబు దంపతులను సన్మానిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఎట్టకేలకు పనులు ప్రారంభం

- ఏడాదిగా నిలిచిన 100 పడకల వైద్యశాల భవన నిర్మాణం
- ఇటీవలే నిధులు విడుదల
- ముమ్మరంగా సాగుతున్న పనులు
- మరో నాలుగు మాసాల్లో అందుబాటులోకి వైద్య సేవలు



నిర్మాణంలో ఉన్న ఆస్పత్రి భవన సముదాయం



భవనం లోపల జరుగుతున్న పనులు

నకిరేకల్ : దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నకిరేకల్ ప్రాంత వాసుల కల మరో నాలుగు నెలల్లో సాకారం కాబోతుంది. ఏడాది కాలంగా నిలిచిపోయిన నకిరేకల్ ఏరియా (100పడకలు) ఆస్పత్రి భవన సముదాయం పనులు ఎట్టకేలకు మళ్లీ మొదలయ్యాయి. మరో నాలుగు మాసాల్లో ఈ వైద్యశాల భవనం పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకొస్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్–విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారి, 565 వ నంబర్ రేణికుంట జాతీయ రహదారి, 365వ నంబర్ తానంచర్ల జాతీయ రహదారులపై ఉన్న నకిరేకల్‌లో 100 పడకల వైద్యశాల అందుబాటులోకి వస్తే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందనున్నాయి.

ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ..

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 జనవరి 21వ తేదీన నకిరేకల్‌లోని 30 పడకల వైద్యశాలను 100 పడకలకు అప్‌గ్రేడ్ చేసిన విషయం విదితమే. ఈ భవన సమదాయాన్ని అందరికీ అందుబాటులో ఉండేలా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారి వెంట రూ.32 కోట్లతో ఆరు ఎకరాల సువిశాలమైన స్థలంలో మూడు అంతస్తులతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ 100 పడకల ఆస్పత్రి భవన సముదాయం పనులు 2024 లోపు పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ నిధులు విడుదల కాకపోవడంతో ఏడాది కాలంగా పనులు నిలిచిపోయాయి. మొత్తం మూడు అంతస్తులకుగాను గ్రౌండ్ ఫ్లోర్‌లో, మొదట అంతస్తులో ఏ, బీ, సీ బ్లాక్‌లు, రెండో అంతస్తులో ఏ, బీ బ్లాక్‌లు నిర్మించారు. సంబంధిత కాంట్రాక్టర్‌కు చేసిన పనులకు నిధులు విడుదల కాకపోవడంతో మిగిలిన పనులు నిలిపివేశారు. రూ.32 కోట్ల నిధులకుగాను రూ.18 కోట్లు విలువైన పనులు 80 శాతం మేర పూర్తయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవ తీసుకుని నిలిచిన ఏరియా ఆస్పత్రి భవనం పనులకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. రెండు బిల్లులకుగాను ఒక విడత బిల్లు ఇటీవల విడుదల కావడంతో నిలిచిన వైద్యశాల నిర్మాణ పనులు పక్షం రోజుల క్రితం ప్రారంభించారు. టైల్స్, డ్రెయినేజీ, భవనం ద్వారాలకు కిటికీలు, పెయింటింగ్, ఆవరణలో సీసీ, ప్రహరీ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం తదితర చిన్నచిన్న పనులు చేయాల్సి ఉంది. రాబోయే నాలుగు మాసాల్లో పనులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

పీహెచ్‌సీ నుంచి ఏరియా ఆస్పత్రి వరకు..

నకిరేకల్‌లో గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న ఈ వైద్యశాలను 1998లో 30 పడకల కమ్యూనిటీ వైద్యశాలగా మార్చారు. రోజుకు 300 నుంచి 450 మధ్య ఓపీ నమోదవుతోంది. ప్రతిరోజూ రోగులు అధికంగా వస్తున్నా వారికి అరకొర వసతుల మధ్య వైద్య సేవలు అందుతున్నాయి. గత ప్రభుత్వం హయాంలో 30 పడకల స్థాయి నుంచి 100 పడకల వైద్యశాలగా అప్‌గ్రేడ్ చేసి పాత భవనం సముదాయంలోనే 100 పడకల వైద్య సేవలందిస్తున్నారు. ప్రస్తుతం 100 పడకల వైద్యశాలలో అవసరమైన డాక్టర్లు, సిబ్బంది సేవలందిస్తున్నారు. ఏటా ఈ ఏరియా ఆస్పత్రికి రూ.6.35 కోట్ల నిధులు కేటాయిస్తున్నారు. బస్టాండ్ సమీపంలో నిర్మిస్తున్న కొత్త ఆస్పత్రిభవనం వినియోగంలోకి వస్తే నకిరేకల్ మండలంతోపాటు, కట్టంగూరు, కేతేపల్లి, శాలిగౌరారం, తిప్పర్తి, నకిరేకల్, కేతేపల్లి, కట్టంగూరు మండలాల ప్రజలకు, తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

> **పనులు ప్రారంభించాం**
>
> నిధులు విడుదల కాకపోవడంతో నిలిచిన 100 పడకల ఆస్పత్రి భవన సముదాయ పనులు తిరిగి ప్రారంభించాం. రెండు విడతల బిల్లులకు గాను ఒక విడత బిల్లులు ఇటీవలే విడుదలయ్యాయి. దాదాపు 80 శాతం మేర భవన సముదాయం పనులు పూర్తయ్యాయి. ఇంకా మిగిలిన 20 శాతం పనులు మరో నాలుగు మాసాల్లో పూర్తి చేస్తాం.
>
> -జితేందర్, ఏఈ వైద్యశాల విభాగం

మాదిగల రిజర్వేషన్ శాతం పెంచాలి



డప్పుల ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చిట్యాల: ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు రిజర్వేషన్లను 11 శాతానికి పెంచాలని నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ మేడి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డప్పుల ప్రదర్శన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణ అశాస్త్రీయంగా ఉందన్నారు. జనాభా ఆధారంగా రిజర్వేషన్లను కల్పించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పాల కృష్ణ, పోకల రమేష్, నోముల పురుషోత్తం, బుస్సు శంకర్, మేడి కృష్ణ, కావలి కృష్ణ, మేడి వీరస్వామి, వడ్డెపల్లి భిక్షం, గ్యార శేఖర్, జోగు ప్రవీణ్, వడ్డెపల్లి కోటయ్య, నక్క కృష్ణ, కూరెళ్ల శ్రీను, మంకాల శ్రీను, వలిగొండ సత్యనారాయణ, జిట్ట స్వామి, పాల నర్సింహ, మాస నరేష్ పాల్గొన్నారు.

సీహెచ్‌సీని సందర్శించిన కేంద్ర బృందం



రికార్డులు పరిశీలిస్తున్న కేంద్ర బృందం

మర్రిగూడ : జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించడానికి సెంట్రల్ టీం నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) ఆధ్వర్యంలో పాపులేషన్ రిసెర్చ్ సెంటర్ బృందం(పీఆర్‌సీ) బుధవారం మండల కేంద్రంలోని సీహెచ్‌సీని సందర్శించారు. ఈ సందర్భంగా రీసెర్చ్ అధికారి కార్తీక్, డాక్యుమెంటేషన్ అధికారి దేవ్‌రాజ్ ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి సంబంధించి వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో పూర్తి స్థాయిలో వైద్యులను కేటాయించాలని నివేదిక సమర్పిస్తామన్నారు. వారి వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, డీపీఓ విష్ణు, సూపరింటెండెంట్ శంకర్‌నాయక్, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ శాలిని, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభానికి దుకాణ సముదాయం సిద్ధం



చిట్యాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ దుకాణ సముదాయం

చిట్యాల: రైతుల అవసరాలు తీర్చుకోవడంతోపాటు శాశ్వత ఆదాయ వనరులను పెంచుకునేందుకు చిట్యాల పట్టణంలోని భువనగిరి రోడ్డులో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 31 దుకాణ సముదాయ (మడిగలు) నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మార్కెటింగ్ శాఖ నిధులు కోటి పదహారు లక్షల రూపాయలతో చిట్యాల పట్టణంలో 2023లో ఫిబ్రవరిలో రెండు అంతస్తుల్లో 31 దుకాణ సముదాయ నిర్మాణ పనులకు అప్పటి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం శాసనసభ ఎన్నికలు రావడంతోపాటు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో భవన నిర్మాణ పనులు మందకొడిగా సాగాయి. ఈ విషయమై గత ఏడాది నవంబరు 18వ తేదీన సాక్షి పత్రికలో 'అసంపూర్తిగా మడిగెల నిర్మాణ పనులు' శీర్షికతో కథనం ప్రచురించడంతో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు స్పందించి మడిగెల నిర్మాణ పనుల్లో వేగం పెంచారు. ఇటీవల దుకాణ సముదాయాల నిర్మాణ పనులు పూర్తి చేశారు. త్వరలోనే చిట్యాల పట్టణంలో దుకాణ సముదాయాలను ప్రారంభించేందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి



నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

చండూరు : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం చండూరు మండల కేంద్రంలో సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉందన్నారు. కార్యక్రమంలో చిట్టిమల్ల లింగయ్య, ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, కత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి, నాగరాజు, రమేష్, అలివేలు, చంద్రమ్మ, కలమ్మ, ముత్తమ్మ, పెద్ద వెంకన్న, దానయ్య, నగేష్, నరేష్, సుమన్, శేఖర్, నరసింహ, జాని, భిక్షం, చిరంజీవి, సత్యనారాయణ, సత్తయ్య, శ్రీను, అంజి, కుమార్, సురేష్ పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న సీఐ కోట కరుణాకర్

నల్లగొండ: గంజాయి సేవించినా, రవాణా చేసినా 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తారని షీటీం భరోసా సీఐ కోట కరుణాకర్ అన్నారు. బుధవారం నల్లగొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ భవన్‌లో నిర్వహించిన డ్రగ్ అవేర్‌నెస్ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత చెడు దారి పట్టకుండా కుటుంబంతో ఎక్కువ సమయం కేటాయించాలని సూచించారు. గంజాయి సేవించారా లేదా అని తెలుసుకునేందుకు ప్రభుత్వం ప్రతి పోలీస్ స్టేషన్‌కు డ్రగ్ కిట్ ఏర్పాటు చేసిందన్నారు. ఆ కిట్టుతో పరీక్ష నిర్వహిస్తే 22 రకాలు డ్రగ్స్ బయటపడతాయని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సదస్సులో ఎక్సైజ్ ఎస్ఐ విజయ్‌కుమార్, మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, ప్రవీణ్ సింగ్, పెరిక సంపత్‌కుమార్, కొండ నాయక్, ప్రసాద్, బాబురావు, ఎన్‌సీసీ బెటాలియన్ కేడెట్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రామలింగేశ్వరస్వామి రథోత్సవం

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లిలో శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు నీల నిర్మల–మహేష్, కల్లు అనిత –శ్రీనివాస్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకల్లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడాల అల్వాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల కాశయ్య, ఆలయ చైర్మన్ సిరసవాడ భిక్షం, ప్రధాన కార్యదర్శి కొంపల్లి నాగరాజుగౌడ్, మలిగిరెడ్డి నర్సిరెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు సల్వోజు భిక్షమాచారి, కూన్‌రెడ్డి గిరి, శ్రీకాంత్, లింగయ్య, రాజు, గణేశ్, విజయ్, రఘు, వేణు, సల్మాన్, భక్తులు పాల్గొన్నారు.

'కులగణన సర్వే బూటకం'

మునుగోడు: కులగణన అంతా బూటకమని, సీఎం రేవంత్‌రెడ్డి నిజాలు దాచిపెట్టి ఓసీలకు అనుకూలంగా లెక్కలు చూపిస్తున్నారని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్‌గౌడ్ ఆరోపించారు. బుధవారం ఆయన మునుగోడులో విలేకర్లతో మాట్లాడారు.

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన బూటకమని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వేలో 51శాతం ఉన్న బీసీల సంఖ్యను 46 శాతానికి కుదించడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి



మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నకిరేకల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానలపై ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో బుధవారం పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బడ్జెట్‌లో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు కేంద్రం ప్రభుత్వం రాయితీలు ఇచ్చిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, ఆయా మండలాల పార్టీ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, లూర్దు మారయ్య, పింజర్ల సైదులు, అవిశెట్టి శంకరయ్య, చలకాని మల్లయ్య, వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు వంటిపాక కృష్ణ, నాగమణి, కోట లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం

నల్లగొండ టౌన్: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికుల హక్కులను కొల్లగొడుతోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలక వర్గాలు కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారాయని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసే చర్యలకు కేంద్రం పాల్పడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కేఎస్.రెడ్డి, పానెం వెంకట్‌రావు, నూనె వెంకటేశ్వర్లు, దోటి వెంకన్న, జి.అంకారావు, శిఖామని, రామలింగయ్య, బెల్లం శివయ్య, యాదయ్య, మల్లయ్య, శంకర్, గంగయ్య, దేవయ్య, లింగమయ్య, నరేందర్ పాల్గొన్నారు.

నీటి పొదుపుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏఈ వెంకటేశ్వర్లు

మర్రిగూడ : రానున్న వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మండలంలోని ఖుదాబక్షపల్లి, రాజాపేటతండా గ్రామాల్లో నీటి సరఫరా పరిశీలనతోపాటు నీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు యూసుఫ్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నలుగురికి జైలు

రామగిరి(నల్లగొండ): డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి జైలు శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ధరణి కోట రాము బుధవారం తీర్పు ఇచ్చారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ట్రాఫిక్ పోలీసులు నలుగురిని కోర్టులో హాజరుపరుచగా వారికి మేజిస్ట్రేట్ ఒకరోజు శిక్ష విధించారు.

10న చలో హైదరాబాద్

చిట్యాల: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ కోరారు. చిట్యాలలో బుధవారం జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్రూరి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మండల కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహ, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, మాదరబోయిన వెంకన్న, రాములు , నరేష్, నర్సింహ పాల్గొన్నారు.

మహా ప్రదర్శన వాయిదా

మర్రిగూడ : హైదరాబాద్‌లో ఈ నెల 7న చేపట్టాలి్సన వేల గొంతులు–లక్ష డప్పుల సాంస్కృతిక మహా ప్రదర్శన వాయిదా వేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ ప్రకటించారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్‌మాదిగ బుధవారం తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన నేపథ్యంలో మహా ప్రదర్శనను వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన

చండూరు : పుల్లెంల జెడ్పీహెచ్‌ఎస్‌లో సరస్వతీ దేవి విగ్రహం ఏర్పాటుకు బుధవారం దాత లోక వెంకటేశ్వర్లు, ఆ పాఠశాల హెడ్‌మాస్టర్ ఆర్.సరస్వతితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో బొడ్డు సతీష్‌గౌడ్, పిన్నింటి నరేందర్‌రెడ్డి, శివగౌడ్, కిరణ్ కుమార్‌రెడ్డి, శివకుమార్, రాజు, సురేష్, సిబ్బంది లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న సీడీపీఓ సక్కుబాయి

మర్రిగూడ : మండలంలోని తమ్మడపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు పురోహితులు గోజు లక్ష్మీనరసింహ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సక్కుబాయి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని తల్లులను కోరారు. అదేవిధంగా ఆరు నెలలు నిండిన చిన్నారులకు అనుబంధ ఆహారం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ముమ్మడి యశోద, హెచ్‌ఎం ఉమాశంకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి అనూష, అంగన్‌వాడీ టీచర్ సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో లెప్రసీ నివారణ



లెప్రసీ లక్షణాలను తెలియజేస్తున్న వైద్య సిబ్బంది

రామగిరి(నల్లగొండ): ముందస్తు జాగ్రత్తలతో లెప్రసీని అరికట్టవచ్చని లైన్‌వాడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇక్తియార్ అన్నారు. లెప్రసీ వ్యాధిపై ఎన్జీ కళాశాలలో జువాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. లెప్రసీ అంటు వ్యాధి అని..ఒకరి నుంచి ఒకరికి సంక్రమిస్తుందని తెలిపారు. వ్యాధి లక్షణాల చార్ట్‌ను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ సి.జ్యోత్స్న, అధ్యాపకులు డాక్టర్ భాగ్యలక్ష్మి, సరిత, మహేశ్వరి, తుమ్మనగోటి వెంకట్, వైద్య సిబ్బంది బి.భాగ్యలత, ఎన్.నాగమణి, జుబేదా బేగమ్, జి.మమత తదితరులు పాల్గొన్నారు.

'కుల గణన నివేదికను తిరస్కరిస్తున్నాం'

నల్లగొండ టౌన్: ప్రభుత్వం ప్రకటించిన కులగణన నివేదికను తిరస్కరిస్తున్నామని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్‌గౌడ్ అన్నారు. బుధవారం నల్లగొండలో బీసీ విద్యార్థి సంఘం, బీసీ సంక్షేమ సంఘం, బీసీ రాజ్యాధికార సమితి, విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సమగ్ర కులగణన సర్వే నివేదిక ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా జనార్దన్‌గౌడ్ మాట్లాడుతూ బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదన్నారు. బీహార్ తరహాలో రెండోసారి కుల గణన సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో పందుల సైదులు, పెండెం ధనుంజయ్, కర్నాటి యాదగిరి, విజయ్‌కుమార్, సతీష్, మహేష్, నరేష్ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడిని అభినందించిన ఎంఈఓ

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం ఇటీవల నేషనల్ జ్యూరీకి ఎంపికయ్యారు. తనకు నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా బహూకరించి పుస్తకాల్లో ఒకటిని బుధవారం ఎంఈఓ బిట్టు శ్రీనివాస్‌కు లచ్చిరాం బహూకరించారు. ఈ సందర్భంగా లచ్చిరాంను ఎంఈఓ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సభావత్ వెంకట్‌కుమార్, కాట్రవత్ పరంగి, బి.శ్రీనివాస్, పెరుమాళ్ల ఉపేందర్, ఎమ్మార్సీ సిబ్బంది సైదులు, రాములు, బిద్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ వార్షికోత్సవం

మునుగోడు: మండల కేంద్రంలోని శ్రీ భక్తమార్కొండయ్య ఆలయ మొదటి వార్షికోత్సవం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా దేవతామూర్తులను రథంపై ఊరేగించారు. వార్షికోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



రామక్క (ఫైల్)

శాలిగౌరారం: మండలంలోని గురుజాల గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు నిమ్మనగోటి రామక్క(105) బుధవారం తెల్లవారు జామున మృతిచెందారు. మృతురాలికి ముగ్గురుకుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రామక్క భౌతికకాయంపై స్థానిక మాజీ సర్పంచ్ గుండా శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

శాలిగౌరారం: ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు బోడ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి గూని వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి కొమరయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరిగె నర్సింహ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేశ్, చింత ధనుంజయ్య, వడ్లకొండ పరమేశ్, కోక సాయి, పడాల రమేశ్, పరశురాం, సైదులు, భరత్, శంకరయ్య, నవీన్, శ్రీకాంత్, సతీష్, భాస్కర్, శ్రీను, మోషె పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు